R.No.M.3152 Estd. 1930

జమీన్ రైతు

ZAMIN RYOT
NELLORE . .

సంపుటం 15 సంచిక 17 | శుక్రవారం 28—4—44 నెల్లూరు. | వెల 0—1—6.

రైతులకు శుభవార్త.

రైతులకు ఎరువులు తయారుచేసిపెట్టేందుకు, రోజుకు వెయ్యిటన్నుల అమోనియం తయారుచేసే ఒక ఫ్యాక్టరీని రెండుసంవత్సరాలలో నిర్మించే విషయం రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

అయితే పెట్టుబడి బ్రిటిష్ దనికులదయితే లాభాలు వారికేగా? రైతుల బోడికోటాకి కిటాక తెల్ల దూరమార్గం.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి, యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం.

మే 8 తేదీన బెజవాడలో జరుగును.

అన్ని జిల్లాలనుండి ప్రతినిధులు విచ్చేయ ప్రార్థన.

— జి. యల్. నరసింహారావు.
సమావేశకర్త (గుంటూరు).

యుద్ధపురాణం:

జపాన్ తోక ముడుచుకోవాలి
డచ్ సామ్రాజ్య పునరుద్ధరణకు పసిఫిక్‌లో యుద్ధం
నియంతల సమావేశం - రెండవరంగం

అస్సాం-బర్మా యుద్ధం

ఈ యుద్ధరంగం ఈ వారంలో కొంతకు కొంత మనవారికి అనుకూలంగానే ఉండినది. కొహిమా నుంచి దిమాపూరువెళ్ళే రోడ్డులో అక్కడక్కడా జపానువారి ఒత్తిడి ఉంటున్నాకూడా మనసేనలకు సరఫరాపరుపాయాలు ఈరోడ్డుగుండా సుగమంగానే ఉన్నవి. అందుకు ప్రతిగా మూగిఉండే జపాను వారిని మనసేనలు తరుమగొట్టుతూన్నారు. ఇంకా ఈరోడ్డుకు ఆపత్తు పూర్తిగా వెళ్ళిపోలేదు. ఇంఫాల్ మైదానంలో జపానుసేనల విజృంభణం తగ్గింది. వారి ఎత్తికోలు ఉరవడి తగ్గిరక్షణ ప్రయత్నాల్లో ఉండేట్టు కనిపిస్తున్నది. ఇంఫాల్‌నుంచి ఈశాన్యంగాపోయ్యే యుక్రాల్‌రోడ్డుపైన మన సేనల పురోగమనం ధాటిగా సాగిపోతూన్నది. ఈరోడ్డులో 23 వ మైలు రాయివద్దఉండే లిటాన్ అనే గ్రామంలోకి మన సేనలు ప్రవేశించినవి. ఇంఫాల్‌కు నైరుతిగాఉండే బిషెన్‌పూర్‌కు పశ్చిమప్రాంతంలో జపాను సేనలతో మన సేనల ముఖాముఖి యుద్ధం సాగుతూన్నది. ఈ ప్రాంతములో జపాను ఒత్తిడి బలీయంగా ఉన్నది. దీనికి తోడుగా జపానువారిని ఎదిరిస్తూ ఉత్తరబర్మానుంచి వస్తూఉండే చైనా అమెరికా సేనలు మోగాంగ్ లోయలో మెల్లమెల్లగానే ముందుకువస్తూన్నవి. ఈ రంగంలో జపాను సేనలు దెబ్బ తింటూన్నవి. ఆరకాన్ రంగంలో జపాను ప్రతిఘటన కొంచెం ఎక్కువయింది. అస్సాంలో ఇక మూడువారాల లోపుగా మాన్సూన్ వర్షాలబాధ అధికమౌతుంది. గనుక యుద్ధం యీలోగానే చాల తీవ్రంకావచ్చు.

పసిఫిక్ రంగంలో అమెరికా విజృంభణం

ఇది యిట్లుండగా పసిఫిక్ రంగంలో అమెరికా సేనలు నావికా యుద్ధాలనుసాగిస్తూన్నవి. న్యూగినీ ద్వీపంలో ఉత్తరకొసన ఉండే ప్రఖ్యాత జపాను నావికాదళ నిలవరమయిన హాలాండియాలో అమెరికా సేనలు దిగినవి. జపానువారి ప్రతిఘటన అంతగాకనపడలేదు. ఇక్కడే కాకుండా దగ్గరలోనేఉండే అయిటాపిలోకూడ అమెరికావారు దిగారు. టానామీరా అఖాతాన్ని ఆనుకొనిఉండే ఇంకో ప్రదేశంలోకూడా అమెరికావారు దిగడముతో రిరుగా దక్షిప్రభుత్వాన్ని నెలకొల్పారు. దచ్చి అధికారులుకూడా ఈ ప్రదేశాలలోదిగారు. ఈ దాడివలన జపానువారి సేనలు ఒకలక్షవరకూ వేరయ్యారు. మదాంగ్, హన్సాదే, వివాక్ అనే జపాను కేంద్రాలను దాటి ఈ కేంద్రాలలో అమెరికావారు దిగడంవల్ల జపానువారి ఆ ప్రదేశాలకు అపాయం హెచ్చవుతున్నది. వివాక్‌కు 200 మైళ్ల వాయువ్యంగా హాలాండియాఉంది. ఈ హాలాండియాపై ఇన్నాళ్ల విమానదాడులు జరుగుతూనే ఉండినవి. హాలాండియా అమెరికావారి వశమయిందన్నీ, దక్షిణంగా అయిటాపీ ప్రాంతంలో టాడ్జీ అనే ప్రదేశాన్ని ఆక్రమించుకొనడమే కాకుండా తీరాన్ని ఆనుకొనిఉండే మూడు ద్వీపాలనుకూడా వారు లొంగదీసుకొన్నారనిన్నీ ఏప్రిలు 25 వ తేదీ నాటివార్త. ఇది కాకుండా వివాక్‌లోని జపాన్ నైనావికాశ్రయంపై అమెరికా విమానాలు దాడి సల్పి బాంబులువేసి శత్రు లక్ష్యాలను నాశనంచేశారనికూడా తెలుస్తుంది. దీనినిబట్టి చూడగా అమెరికా జపాను నాశనానికి పూనుకొన్నట్లు అగుపిస్తున్నది. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి కర్టిను పసిఫిక్ రంగంలో జపానువారివి 1 లక్షనుంచి 115,000 వరకు సైనికదళాలున్నూ, 140 నుంచి 175 వరకు యుద్ధనావలున్నూ, 200 నుంచి 270 ఓడలున్నూ 5 వేలనుంచి 6 వేల విమానాలున్నూ నాశనమై పోయి ఉంటాయని అంచనా వేస్తున్నారు.

సుమాత్రాపై దాడి

ఏప్రిల్ 20 తేదీనాడు వార్తల ప్రకారం మిత్రమండలి యుద్ధనావలు 19 వ తేదీ బుధవారం ఉదయం అనేకంగావెళ్ళి సుమాత్రా ఉత్తరకోస్తాలో ఉండే ప్రఖ్యాత వైమానికాశ్రయమైన సాబాంగ్, లోక్నాలంపై గొప్పదాడిచేసి జపానువారికి విపరీత నష్టం కలుగజేసివచ్చినట్లు తెలుస్తూన్నది. దీనిని బట్టిచూస్తే మౌంట్‌బేటన్ మకాంమార్పునకు ప్రాముఖ్యంలాగా తెలుస్తూన్నది. ఇక జపానువారి నావలు దారిచూసుకోవలసి వస్తుంది. సాబాంగు స్థావరం గావాలా ప్రాముఖ్యాన్ని పొందిఉంది. సిలోనుకూ సింగపూర్‌కూ నడుమ ఒకే సమరేఖలోనున్నదనుమ ఉంది. దీనికి మంచి వహాలనిర్మితమైనరేవుఉంది. హిందూ మహాసముద్రంలో సింగపూర్ ఆధారంగా దాము చేయదలచుకొన్న దాడులకు జపానువారికి యిది ప్రఖ్యాత స్థానం. ఇది వారికి 1942 మార్చిలో వశమైంది. తరువాత డిసెంబరులో దీనిపై మిత్ర విమానదాడి ఒకటి జరిగింది. ఈదాడివల్ల చర్చిల్ ప్రధాని పార్లమెంటు ఉపన్యాసంలోచెప్పిన నావికాదళం చాలా తీవ్రబలయుతంగాఉందని ఏర్పడుతూంది.

హిట్లర్ ముస్సోలినీల సంప్రతింపులు

యూరప్‌ఖండంలో రెండో యుద్ధరంగం తొందరలోనే ప్రారంభింపబడుతుందని అందరూ అనుకొంటున్నారు. జర్మనులు ఇది మేనెలలోగా అని జర్మను అంచనా. కనీ, అనివారాలలో (20,21 వ తేదులలో) జర్మనీ నియంత హిట్లర్ ముస్సోలినీతో సంభాషణలు జరిగించాడట. ఈ సంప్రదింపులో రిబ్బన్‌ట్రాప్, కీటల్ అను ప్రఖ్యాత జర్మను సేనానిగూడ పాల్గొన్నారు. రెండో యుద్ధరంగం ఏర్పడితే ఎదుర్కొనేదానికి తగు ఉపాయాలను దర్శించడానికి ఆలోచనలుచేశారు. ముస్సోలినీ రష్యా బోల్షివిక్ పిశాచాన్ని రూపుమాపడంలో తనవారి దృఢనిశ్చయాన్ని, యూరోప్ భవిష్యభాగ్యాన్ని ఏర్పాటుచేసే కుతూహలాన్ని వెలిపుచ్చగా జర్మనీ దాన్ని ఒప్పుకొన్నది. ఇటలీ రంగాన్నుంచిన్నీ ఇతర గులాందేశాల్నుంచిన్నీ జర్మను సేనలను వెనుకకు పిలిచి రెండో యుద్ధరంగాన్ని ఎదిరించడంలో సలబు ఈ సమావేశంలో చర్చచేసిన అంశమయినట్లున్నూ ఈయుద్ధ ప్రతిఘటనలో ఇమ ఇవేయుంగల సహాయాన్ని చయచేయువలసింది జపానును వేడినట్లున్నూ తెలుస్తూన్నది. జర్మనులు అప్పుడే ఉత్తర ప్రాంతములోనుంచి జనాలను ఖాళీ చేస్తూన్నారట. స్వీడన్‌తో ఏ సంబంధం లేకుండేట్లుగా కోపెన్‌హేగన్ (డెన్మార్క్)ను వెలివేశారట.

జర్మనీ యుద్ధంలో జయించిన రాజ్యాలపై యుద్ధకాలంలో అధికార పంపకాన్నికూడా మిత్రమండలి ప్రతినిధులు అప్పుడే ఏర్పాటుచేసుకొన్నారు. జర్మనీని మూడు భాగాలుగాచేసి ఆయా సేనల ఆధిపులో ఉంచవలెనని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ ఒక ప్రణాళికను తయారుచేశారు. బవేరియా, బేడన్, వర్టెంబర్గు ప్రాంతాలతోకూడిన జర్మనీ దక్షిణభాగంపై అమెరికాఅధికారమున్నూ రష్యన్లు ఎల్బనదీ ప్రాంతంవరకున్నూ, ఇతర కోస్తా ప్రాంతవరకూ బ్రిటిష అధికారమున్నూ ఉండేట్లు తీర్మానింపబడింది. అంతేకాకుండా బెర్లిన్ నగరం మాత్రం మూడు రాజ్యాలు తమ సాముదాయక ఆధిపులో ఉంచుకొంటారు. ఆస్ట్రియా ఆక్రమణ విషయంలో మూడు రాజ్యాలకూ కావలసిన పంపకం జరుగుతుందనికూడా తెలుస్తున్నది.

రష్యా రంగం

రష్యా రంగంలో యుద్ధం రష్యన్లకు చాల అనుకూలంగా ఉంటూన్నది. క్రిమియారంగంలో జర్మను సేనలను లేకుండాచేసే పనిలో తీవ్రనిమగ్నమై ఉంది. కార్పేతియన్ పర్వతప్రాంతాలవద్ద యుద్ధం సాగుతూన్నది. జర్మనులు ఒడెస్సాకు 200 మైళ్లదూరంలోఉండే రుమేనియా రేవుపట్టణం

[రాబ 6 వ పేజీలో]

లోకాభిరామాయణం

★ తప్పెట్ల తగాదా ఆచారి—
★ వలపులేని సామ్రాజ్యసుందరి—
★ రాయిగారి భత్యం - కమ్యూనిస్టుల కపటం—
★ ' నీకేం పుట్టిందయ్యా జోషీ '

— ఢుంఢి జగన్నాథం

భారత జాతీయ కాంగ్రెసు పితామహులలో ప్రముఖులగు సేలం విజయ రాఘవాచారిగారు కీర్తిశేషులైరన్నవార్త దేశమంతటా సహజంగా విషాద కారణమైనది.

ఆచారిగారు అసాధ్యులు. సమస్య ఉదయించిందంటే, దాని పరిష్కారంలో ఈయనకు మించిన సామర్థ్యం కలవారులేరు. భాగ్యహీనయగు సింహపురిలో ఇతఃపూర్వం అత్యంతంగా ప్రజాహింసకు కారణమైన పేరుపోలిన తగాదా సేలంలో ఒకప్పుడు బయలుదేరింది. ఏమైనాసరే తెమ్మయై వంగనిది, మానై వంగదని ఆచార్యులవారు గ్రహించి, నడుము బిగించారు. రాత్రికిరాత్రి స్థల స్వరూపం మారిపోయింది. ఇక సమస్య ఎక్కడిది? తప్పెట్ల తగాదా అమాంతం అర్ధరాత్రివేళ అదృశ్యమైపోయింది.

ఆచార్యులవారు ఈ చేసిన పని ఏల్లవేళలా, స్థలాంతరములందునా ఆచరణయోగ్యమగునా? అన్నది వేరేప్రశ్న.

అసలిట్టి విరక్షణమైన, ఉభయతా హింసారహితమైన అభిప్రాయభేదాలు రాకూడదని నా అభిప్రాయం.

* * *

బ్రిటిష్ సామ్రాజ్య సుందరిని చూచుకొని మరి వివాహ సామ్రాజ్యవాదిని తాముస్సులో ఒక పెద్ద మనిషి ఇట్లని ఎత్తిపాడిచెను. "ఈ సుందరికి నీపై వలపులేదు. దీనిని నీవు అపహరించి తెచ్చినావేమి?"

ఈపలుకులు విని సామ్రాజ్యవాది స్వగతంగా ఇట్లనెను. "నలుగురిపై పెత్తనం చలాయిస్తేగాని రాజ్యంకాదు. నలుగు రాజ్యాలను కలుపుకుంటేనే గాని సామ్రాజ్యం కాదాయె! ఎవరిసొత్తూ తాకకుండా ఎవరికీ బాధకలుగకుండా సామ్రాజ్యం సంపాదించే మార్గం ఏమైనావున్నదా? తాతలనాటినుండీ ఇట్లాంటి నిర్భాగ్యులు కూనేవాండ్లు వుంటనేవున్నారు. వీరి ప్రలాపాలవల్ల అయ్యేనా పొయ్యేనా? అయినా, ఈ వాక్యం అంబువ్వాడిక్రింద మారింది ఇటీవలిటీవల. సామ్రాజ్యవాదులంతేనరి, ప్రతిచోటా ప్రతి ప్రజా వాయువుకూ ఒంటికాలిమీద లేచేవాడేనా?

ఇది మంచికిరాలేదు."

* * *

ఇండియన్ లేబర్ ఫెడరేషనుకు యమ్. యన్. రాయిద్వారా యేటా 13,000 రూపాయలు ముట్టజెప్తున్నామని సర్కార్‌వారంటారు.

నాకా గొడవ ఏమీ తెలియదని ఫెడరేషన్ అధ్యక్షుడు జమ్నాదాస్ మెహతా అంటాడని ఒక చెన్నపట్నం వార్త.

ఫిలడెల్ఫియాలో కార్మిక మహాసభలో పాల్గొంటూవున్న మెహతాచాకే చెన్నపట్నంనుంచి ఎట్లా వచ్చింది? అని యమ్. యన్. రాయిగారి సహేతుక ప్రశ్న.

తవశీలమ్ము ఇవ్వలేదని రాలు అవలేదు. అంతవరకూ ఒక సంగతి రూఢిగా తెలిసినట్లయింది.

ఈమాటమీద 'మావాడా గవర్నమెంట్‌పనిపిరాయ్ అంటే నమ్మారా!' అని మాస్కో మాతృవత్రులు కొందరు అక్కడక్కడ ప్రసంగించిరని వినికిడి. గురిగింజ...........?

జీతంబత్తెంలేక (!) సర్కారుకు దాసోహం అన్నవక్తికంటె, చేసిన ప్రచారానికి ప్రతిఫలం పొందడం మేలుగాదా?

* * *

అసెంబ్లీలో ఫైనాన్స్‌బిల్లుకు అనుకూలంగా ప్రకాశపనికి వ్యతిరేకంగా వోటు చేసిన యన్. యం. జోషీ బొమ్మవేసి దీనిక్రింద "నీకేం పుట్టిందయ్యా" అని హోరం సంపాదకుడు వ్రాసిపెట్టాడు.

జోషీ నామినేటెడ్ మెంబర్ అయినా, సర్కారు ప్రచారవిన్న అవలంబించేవాడు. ఈయన వాదించి వాడి అప్పసంగతి ప్రభుత్వం ఎరుగును. కాని మరానా అసామీ అని ఈయనలో సర్కారువారి విశ్వాసం. జోషీ విప్లవకారుడు. కాదని, కాలోరని ప్రభుత్వం యెరుగును.

కార్మిక పురుషమంలో జోషీది పెద్ద చెయ్యి. అక్కడతలో జవహర్‌లాల్ నెహ్రూనా జోషీ కార్యకుశలను కార్యదక్షతను ప్రశంసించెను.

జోషీ విశ్వయుడు కాదాము. ఒకసారి ఈయన లండన్ వెళ్లేటప్పుడు కమ్యూనిస్టు పక్షీవారు 'లండనులో మావాండ్లకు ఏది ఉత్తరం ఇస్తాము. దయచేసి కొంచెం తీసుకవెళ్తారా?' అని అడిగారు.

కవరు మూయకుండా ఇస్తే అలాగే తీసుకెళ్తానని ఆయన సమాధానమిచ్చారు.

ఆ తర్వాత మరి, కమ్యూనిస్టులు ఉత్తరం ఇచ్చారో, లేదో తెలియదు.

పెళ్లి కట్నం రు 10

ఒంగోలు తాలూకా రావినూతల వాస్తవ్యు లును, కుర్రావారి పాలెం హిందూ ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుడును అయిన కంపర్ల చిన్నయ్యలు చౌదరికి, నాదెండ్ల వెంకటేశ్వరరావుగారి సోదరి సరస్వతీదేవి గారికిచ్చి 14-4-44 తేదిన జరిపిన వివాహ మహోత్సవ సందర్భమున వధూవరుల పక్షిన జమీన్‌రైతుకు రు 10/-లు కానుకగా పంపినందుకు కృతజ్ఞులము. వధూవరులకు ఆయురభ్యున్నతులొసగుదుముగాక.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటర్.

జమీన్ రైతు

28—4—44

ఇదేనా స్వాతంత్ర్యం?

"భారత ప్రభుత్వముకు సరిపడని సంగతుల యేవీగూడ ప్రపంచముకు తెలియరాదు. మిలిటరీదృష్ట్యాకార—ఈ దృష్టితోనే, భారత దేశంనుంచి పత్రికా విలేఖకులు పంపే అన్ని విధములయిన వార్తలు, వ్యాఖ్యలును సూరింట 90 పాళ్లు పడపోతచేసి పంపబడుతూన్నాయి"

అర్థంలేని యీ సెన్సార్‌వల్లనే, బెంగాలు కరువు, మహాత్మ గాంధి నిరసన వ్రతము లాంటి ప్రధాన విషయములకు సంబంధించిన యదార్థము బ్రిటన్‌కు చేరనేలేదు. ఈలాంటి పరిస్థితులలో తన విలేఖరి ఇండియాలోవుండటం, అవమానకరమని తలంచి, భారత ప్రభుత్వపు నిరంకుశత్వముపట్ల నిరసన సూచకంగా, లండన్‌లోని "రేనాల్డు న్యూస్" పత్రికా సంపాదకుడు, తన విలేఖరి టామ్‌వింటర్‌ను లండన్ రప్పించుకుంటున్నారు.

భారత ప్రభుత్వంయొక్క సంకుచితదృష్టి, నిరంకుశత్వం ఈనాటికైనా బ్రిటన్‌లో రేనాల్డు న్యూస్‌లాంటి కొన్ని పత్రికలు గ్రహించగల్గి నుండుట గమనింపదగిన విషయం.

భారత నాయకులను జైళ్లలో కుక్కి, భారత ప్రజా జీవి అణచివేసి, భారత ప్రజాయాప్పితమును పరిహసించుచూ, "కాంగ్రెస్ నాయకులు జపాను యేజంట్లు"అని ఆధారరహితమైన అభూతకల్పనలను ప్రపంచమంతా వ్యాపింపచేసి, భారత ప్రజలకు ప్రపంచ సఖ్యతను దూరంచేయనుంకించింది.

ఈ బండారాన్ని బహిర్గతపరచుటకే, మహాత్ముడు 14 మాసాల క్రిందట ఆగాఖాన్ భవనమను ఆ జైలు ఖానాలోనే ఉపవాస దీక్షబూని, తన నిష్కళంకతనుచాటాడు. తనపైమోపిన భరింపరాని ఆ నిందల రుజువుచేయమని సవాల్ చేశాడు.

జైలునుండి బయటకు వచ్చిన శ్రీమతి సరోజినీనాయుడుగారు 'కాంగ్రెస్‌యొక్క హానిష్టు ప్రాతిహాల్యత'ను ప్రస్ఫుటంగా చాటెను.

నిన్న మొన్ననే యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగూడా "అన్నివిధములైన విదేశీయుండ లోహితులను స్వతంత్ర హోదాతో భారతదేశం ప్రతిఘటించుచుండి"అను కాంగ్రెస్ పాలసీని పునరుద్ఘాటించారు. మాజీ అస్సాం ప్రధాని గోపీనాథ బార్డోలాయిగారు "నేనైనా మాస్వాతంత్ర్యాన్ని గుర్తించండి. ఏప్యా దైనాలనే మనపెంచు స్వాతంత్ర్య పిరివిహారించేసి, హాని ఎయిను దుసుమాడగలం" అని హెచ్చరించారు.

ఇలాంటి "అప్రియ వదనాలు" బయటకు పోకుండా, అర్ధిశాఖనా కాముచేసిన అసత్య



బస్సు రేట్లు.

రేటు మైలుకు 0-0-6 చేశారేగాని అమలు జరగడంలేదు. నెల్లూరు to యిస్కపల్లికు 0-11-0 లు వసూలుచేయవలసివుంటే 0-12-0 లు వసూలుచేస్తున్నారనీ, యిస్కపల్లి- అల్లూరు మధ్య 0-0-6 లు హెచ్చుగ వసూలుచేస్తున్నారనీ యీవిషయం సజీరియా బస్‌వారికి రిజిష్టరు పుత్తరంద్వారా తెలిపితే అవుత్తరంగూడాతీసుకోక వాప్సుచేశారని వి. రమణయ్యగారు మాకు వ్రాస్తూ అవుత్తరంగూడా మాకు పంపినారు. విచారించి అధికార్లు చర్యలు తీసుకోవాలె.

నెల్లూరు మైపాడు బస్‌వారిదుండగం జాస్తిగావుంది. నెల్లూరు నుండి మైపాడుకు 0-8-0 లు చార్జి చేస్తున్నారు. 14 మైళ్లకాంట్టే 0-7-0 లే వుండాలె. అదల్లావుంచండి. మైపాడేగాదు మధ్యలో ఏక్కడదిగినా 0-8-0 లు తెమ్మంటున్నారు. ఇందుకూరుపేటకు యిదివరకు 0-6-0 ఉండేది. రేట్లు తగ్గినతర్వాత ఇప్పుడు 0-8-0 యివ్వకోవలసినట్లువిర్పడ్డది. ఎచర ప్రచారం, పసబయటబడునను సహజభీతితోనే ఇలా త్రొక్కిపట్టింది.

"కొందరిని ఎల్లకాలం మోసగించవచ్చు, ఎల్లరిని కొంతకాలం మోసగించవచ్చు. కాని ఎల్లరిని ఎల్లకాలం మోసగించలేవు" అన్నట్లు భారత ప్రభుత్వం ఎల్లకాలం ప్రపంచం కళ్ళు కప్పివేయలేకపోతున్నది.

ఈ స్వచ్ఛ మోసాన్ని గ్రహించిన, రేనాల్డు న్యూస్‌లాంటి పత్రికలు భారత జాతీయతత్వమును, భారతజాతీయ వాంఛా సమంజసత్వమును ప్రపంచమునకు తెలియపరచి, మిత్ర నాయకులను నిద్రలేపి, నిజమైన ప్రజాస్వాతంత్ర్యసంరక్షణకు కంకణం గట్టుకొనుగాక యని ఆశించుచున్నాము.

ఈయుద్ధం స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యముల సంరక్షణకు జరుగుతూన్నదని ఒకవంక పెద్ద కబుర్లుచెబుతూ, వేరొకవంక డచ్ యీస్టిండీస్‌లో నేడు జయించుతూన్న భాగాలను తిరిగి డచ్ సామ్రాజ్యపాలకుల కంటగట్టుచున్నారు!

ఇది స్వాతంత్ర్య జపంచేస్తూన్న దానిన ప్రజలలో ఎలాంటి వుత్సాహాన్ని రేకెత్తింపజాలదు.

సత్వర విజయసాధనకు, సుస్థిరశాంతి స్థాపనకు మార్గం కొకటేలదు. చిన్న పెద్ద అని, తెల్ల, నల్ల అని వంగుభేదం లేకుండా అన్ని దేశాలకు సర్వస్వాతంత్ర్యం చేకూర్చుటే, తమ ఆశయమని మిత్రనాయకులు సుస్పష్టంగా ప్రకటించి, వారి ప్రకటనలందు అందరు ప్రజలకు ముఖ్యంగా పతిత ప్రజలకు నమ్మకం కుదుర బట్టె, పెన్వెంటనే, భారతదేశంలో బాధ్యతాయుతమగు జాతీయ ప్రభుత్వమును నెలకొల్పాలి. ఇది జరిగిన నాడు యుద్ధ స్వభావంలో నేగాక, యుద్ధ గమనంలోగూడ వర్ణింపనలవి నాని అనుకూలమగు మార్పువచ్చి తీరుతుంది!

సామ్రాజ్యాందకారి వ్యామోహాంలో పడియున్న బ్రిటన్‌కు జ్ఞానోదయం కల్గునట్లు మిత్ర భాగస్వాములు స్టాలిన్, రూజ్‌వెల్టులు యీవిషయంలో పట్టుపట్టి, ప్రపంచ స్వాతంత్ర్యాశయం పట్ల తమకుగల నిజాయితీని ప్రకటించాలి.

ఇది జరగనంతవరకు, "పతిత ప్రజలు యుద్ధంపట్ల ఉత్సాహమును ప్రకటించలేరు" అను వెండెల్ విల్కీ హెచ్చరిక అసమంజసం గానేరదనియే మా అభిప్రాయం.

వేస్తే వున్నమతి పోయినదన్న హామెంతగావుంది. ఇందుకూరుపేటపోలీసు చర్యతీసుకోనంటుందా?

టవున్.

హెల్తుశాఖకు మామనవి: పడమటవారిపీధి కూరగాయల మార్కెట్టులో మధ్యాహ్నం తర్వాత యీనాదుల కాపురం, వారిబిడ్డల మూత్రపురీషాలు, ఖర్భంచేయుతుండగానే మరుపూట ఆ ప్రదేశంలోనే వంకాయలు, బెండకాయల అమ్మకం జరుగుతున్నది. ఓ హెల్తమ్మా! ఒకమాటు తాము దర్శించండి.

కేరళ విలాస్‌లో ముందురోజు మాంసం వాడుతుంటే పట్టుకొన్నారట.

బ్రాహ్మణేతరులకూడా కొరకని సంతపేట నేతి కొట్టును చివరకు పోలీసు సహాయంతో యీరి హెల్తమ్మవారు పట్టుకొని పైకిపంపితే పతిఅర్హమైన కర్తీఅని తేలింది. ఆకొట్టు జాల్మానా గూడా పెట్టుకొన్నదట. ఈనేతికొట్టు పైవిస్వర మన్నంతరం ప్రారంభంసుండిగూడా యిల్లనే జరుగుతున్నదే. 20 యేండ్లు దాటితే యీయ జమెంటుహక్కు ఏర్పడుతుంది గదా! ఇన్నాళ్లులేనిది యీనాడెల్లానేరమౌతుందన్నా!

చంద్రభవన్‌వారి కాఫీపొడిని పట్టుకొని మద్రాసుకు పంపితే నూటికి 2 పాళ్లు కాఫీపొడి, 98 పాళ్లు పిండివగైరా పదార్థాలు కల్తీవున్నవట. ఈకల్తీకి రు 40 లు జాబోలు వడ్డినగూడ జరిగింది.

ఇదయినా యీహెల్తమ్మ చేసిన కృషేనని నే వొప్పుకుంటా. కాని పాత్రలు, న్యూసు క్లెన్సు చేయడంలేదు. పాత్రలు మురికినీళ్లలో ముంచి తెస్తారేగాని సరిగ్గా ఒళ్లోంచేయరు. పదార్థాలు దేనితో తయారుచేస్తున్నారో బైట బోర్డులేదు. ఇవన్నీ సరిజేయమని మాహెల్తు రిక్వెస్టు.

మున్సిపల్ సర్వెంటు 'రాజా' (రాజా అంటే King గారు) మున్సిపల్ బండికున్న కొత్తటైరు ఎవరికోయిచ్చిపాతది చక్రానికితగిలించి కుంభకోణం చేశాడని పోలీసు రిపోర్టు. రాజాగారి పరార్.

కట్టెలు - బొగ్గులు.

అక్కడక్కడ కట్టెల డిపోలు ఓపన్‌జేశారు. ఆడిపోల్లో కొండంత పెత్తునంబైలు తనవర్తుతున్నందున ఇండ్లోబాధ తీరకపోయినా, కండ్లోబాధ కొంత ఉపశమించింది. డిపోలు చాలవు జాస్తి జెయ్యాలి, బొగ్గులకథగూడా యింకా తృప్తిపడలేదు.

కాలేజికమిటీ

ఏప్రేలు 30 తేది సా॥ 5 గం॥ వరకు కాలేజీలో సెక్రటరీ ఆఫీసు తెరచియుంచబడును. టిటర్లుగా చేరదలచినవారు చేరవచ్చును అని ఎ. సి. సుబ్బారెడ్డిగారి ప్రకటన.

టవున్ సినీమాలు

గర్వగరుడభంగం వినాయకలో- హనుమంతుని కుప్పిగంతులు, విశ్వరూప సందర్శనం చూడమని బ్రోచ్యాసర్లమాట. భానుమతి ఇక్కడ రాణించిందో? కృష్ణప్రేమలో రాణించిందో ఒకమాటు చూచి జడ్జిమెంటు చెప్పమనిగూడా మా మన్వి-

కొత్తహాలులో 'సైకిల్‌వాలె' స్టంటు పిక్చర్.

• • •

వినాయక మేనేజిమెంటు 20 తేది నుండి మారింది. అంతకుముందు కోపల దామెనగావుంటుండినది. శ్రీనివాసులు కమీషనర్‌గా వచ్చిన తర్వాత మాంచి కట్టుదాటుకుతెచ్చి మద్రాస రకమనిపించారు. స్వామి మంచి మేనేజరు. ఇప్పుడు స్వయంగా స్వయం మంత్ర స్వంతదార్లకు అంతా మొగ హెచ్చు 3 మీసనరు మాదిరి పీరెట్లు మేనేజర్ చేయగలరు లేండి.

హనుమారెడ్డి కేసు

జనవరి 26 తేది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో అరెస్టుచేయబడిన గం॥ హనుమారెడ్డిగారి మీద క్రిమినల్ లా అమెండుమెంటు అక్టుప్రకారం నెల్లూరు డిస్ట్రిక్టు కోర్టులో కేసుపెట్టేరు. 5 తేది ముత్తుకూరులో వాయిదా.

ఆంధ్రాటీచర్సు మహాసభ

ఆంధ్రరాష్ట్ర టీచర్సు ఫెడరేషన్ వార్షిక మహాసభ మే 6 తేదీన నెల్లూరు టౌనుహాలులో జరుగుతుంది. అధ్యక్షులు వి. వి. నారాయణస్వామి నాయుడుగారు. ప్రతినిధి రుసుము 1 రూ. 1 తేదీ లోగా వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు వి. వి. నరసింహారావుగారికి పంపాలి. తీర్మానాలు పంపదలచువారు తే 1 ది సా॥ 5 గంటలలోపల కార్యదర్శి యిచ్చి స్కూలు హెడ్మాస్టరు పేర పంపాలి.

రేషనింగ్

రేషనంగ్ లెక్కప్రకారం కుటుంబాలు 18701
జనాలు : పెద్దవాళ్లు 49316
పిల్లలు 14780
మొత్తం 64096

ఇంకా తేది నిర్ణయంకాలేదు.

రిక్షాలు

రిక్షాలు అన్నిటికి పోలీసు లైసన్సు యివ్వలేదు. అందువల్ల టవున్‌లో ప్రయాణ సౌకర్యాలులేక జనులే బాధపడుతున్నారు. రిక్షా ఓనర్లు, లాగే కూలీలు, ఏక్కే ప్రయాణీకులు మూడువర్గాలు నానా అగచాట్లు పడుతున్నారని Dy. S. P, కి మా విజ్ఞాపన.

అవీ - ఇవీ

బెజవాడ వెంకట్నారాయణరెడ్డిగారి పెరోల్ 15 దినములు పొడిగించారు. ఆఖరు గడువు మే 3 తేది.

• • •

మాంచి సంగీత విద్వాంసుడు శింగపేట వెంకట్రమణయ్యగారు మరణించారట. సాహిత్యంలో వెంకటాద్రిశాస్త్రుల వారెంత ఘటికులో సంగీతంలో వీరుగూడా అంతటివారే. సంగీతలోకానికి మాహాను భూతి.

• • •

జిల్లాకలెక్టరు పీనాయిగ్నరిని మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగా వేశారు. వీరు యిక్కడమంచి కలవుమీద మేనెలలో పోతారు. ఇక్కడెవరో ఇంకా తెలియదు. —విమర్శకుడు.

నెల్లూరు బజారు ధరలు

కొత్త మొలగొలుకులు పుట్టి 1 కి	రు. 140—0—0
మద్రాసు సవరు 1 కి	రు. 53—4—0
వెండి తులం 1 కి	1—7—0

పులవల ధర విపరీతంగా వుంది. యింకా ధర తెగలేదు. మైదాధర నెలరోజులైనా దానిధరగూడా తెగలేదు. గోధుమలు బజారుకిచ్చినవట్లుకు ఆయి పోయినవి.

అంగళ్లకు యినపసామాను వచ్చిందిగాని, ధర నిర్ణయంకాలేదు.

★

స్థలాభావంవల్ల యీవారం ప్రచురింపలేకపోయిన ముత్తరాజు గోపాలరావుగారిసమాధానం వచ్చేవారం ప్రచురింపుతాం.

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు

మే 9 తేది నెల్లూరులో స్థాయిసంఘ సమావేశం

నెల్లూరుజిల్లాలోని వైద్య విద్వాంసు లందరు పై సమావేశమునకు విచ్చేసి ఈసారి పరిషత్తు మహాసభను, ఓషధీ ప్రస్థానమును నెల్లూరు జిల్లాలో జరుపునటుల ఆలోచింపప్రార్థన. —వైద్యవిద్వాన్.

యూత్ కాంగ్రెస్‌కు 110 రూ కట్నం

కృష్ణాజిల్లా కాంగ్రెస్‌వాది, జిల్లా రైతుసంఘ పుపాధ్యక్షులునగు శ్రీ పిడికిటి రామకోటయ్యగారు తమ కుమార్తె చి॥ సౌ॥ రంగనాయకమ్మను, శ్రీ ప్రాయారి పూర్ణచంద్రరావుకిచ్చి పునాదిపాడులో 17 తేదీన జరిగిన వివాహ సందర్భములో, జిల్లా యూత్ కాంగ్రెసుకు వధువు తరపున రు 100 లు, వరుని తరఫున 10 లు కట్నం మొసంగారు.-(ఏ.పి.)

రామచంద్రరావుకోసరం సోదా

భీమవరంలో 24 తేదిన పోలీసు పెద సుబ్బరాజుగారిష్టి సోదాచేశారు. ఏమీ దొరకలేదు. ఇంకా జైలు నుంచి వచ్చిన పెన్మెత్స రామచంద్రరావుగార్ని దాచిరని అనుమానంతో యీసోదా జరిగిందట. —ఏ.పి.

స్టాలిన్ యెత్తుగడ: కమ్యూనిష్టుల గుండెదడ

8

—కోలనార్

స్వాతంత్ర్యం లేనిదే కడుపునిండా కూడు లభించుట దుర్లభమని, సోవియట్ యూనియన్, తదితర నియంతృత్వ పాలక దేశాల ప్రజల అనుభవాలు తెల్పుతున్నాయి. నియంతృత్వ అధికారముక్రింద పాలింపబడుతున్న బహుళ ప్రజానీకం స్వాతంత్ర్యాన్ని కోరుతూ న్నది, నియంతృత్వాధికారులు వినా, మరెవ్వరూ నియంతృత్వమును ప్రేమించటంలేదు.

—లూయీఫిషర్.

రష్యాలో స్టాలిన్ పెత్తనానికి రావటముతోనే ప్రపంచవిప్లవ ఆశయానికి తిలోదకము లివ్వబడ్డాయి. 'ఒక్క దేశంలో సోషలిజం' నిర్మించవచ్చునను సిద్ధాంతము సృజించి, కేపిటలిస్టు పరివృత ప్రపంచంలో, ఒక్క రష్యాయందైనా సోషలిజమును సృష్టించగలమనే ధైర్యంతో కార్యక్రమానికి గడంగాడు కామ్రేడ్ స్టాలిన్!

ప్రపంచ విప్లవం వస్తేనే

కేపిటలిస్టు పరివృత ప్రపంచంలో ఒక్క దేశమందు సోషలిజం నిర్మించటం కష్టతరమని లెనిన్ గుర్తించాడు! ప్రపంచములో కేపిటలిజం వున్నన్నాళ్లు సర్వాంగ సుందరమైన సోషలిజం ఒక్క దేశంలో విలసిల్లజాలదని గుర్తించాడు.

సోషలిజము చిరస్థాయిగా మనవలెనంటే, ప్రపంచమంతటా శ్రామిక విప్లవాలు (ఆయనదృష్టిలో యూరపియన్ పారిశ్రామిక దేశాలు) జయప్రదంగా జరగాలని, వలసదేశాలలో స్వాతంత్ర్యోద్యమాలు జయప్రదంగావాలని, అనాడే సోషలిజము నూటికి నూరుపాళ్లుగ అభివృద్ధి చెందగలదని లెనిన్ గమనించెను. రష్యాలో విప్లవము విజయవంతమైన పిమ్మట, యూరప్ అంతటా విప్లవాలు సాగించు తలంపుతో, 'కొమింటార్న్' అనబడే మూడవ ఇంటర్నేషనల్‌ను సృష్టించాడు. ఆయన ఆశించినట్లు జర్మనీ, పోలెండు, ఇటలీ మున్నగు యూరపియన్ దేశాలలో విప్లవాలు చెలరేగినాయిగానీ, ఆదేశాలలో విప్లవం విజయయాత్ర చేయలేకపోయింది. ఆవిప్లవాలల్లా, రష్యాపై ధ్వజమెత్తిన 22 దేశాల ధనికవర్గ నాయకులను. బెదిరించి రష్యానుంచి. వారి సైన్యాలు ఉపసంహరింప బడునట్లు మాత్రం చేయగల్గాయి!

ఒక దేశంలో సోషలిజం!

యూరప్‌లో విప్లవాలెక్కడా విజయవంతముగానందున, రష్యా ఒక్కటే విప్లవ విజయోత్సవం జరుపుకోవలసి వచ్చింది. సోషలిజమును నిర్మించుకొనుటకు పునాది యనదగు అవకాశం ఒక్క రష్యాకు మాత్రమే లభించింది. అయితే ధనికవాద పరివృత ప్రపంచంలో ఏకైక దేశమగు రష్యా, గమ్యస్థానమగు సోషలిజము చేరుకోగలదా? అది అసాధ్యమని. లెనిన్ మహాశయుడే తెల్పాడు. రష్యా అనుభవంగూడ అదే సత్యమని ప్రకటించింది. సోషలిజం అంటే ఏది? అది ప్రజల 'ఆర్థిక జీవితప్రమాణాను వృద్ధిచేయునదై వుండాలిగదా? ప్రజలకు విశ్రాంతి, సౌఖ్యాలు అధికంగా వుండాలిగదా? ఈవిషయంలో స్టాలిన్ నాయకత్వముక్రింద రష్యా ఏ మాత్రం ముందంజవేసింది? జారిస్టు నిరంకుశ పరిపాలననాటికన్నా, రష్యన్ ప్రజల జీవితం యెన్నోరెట్లు సుఖమయమయిందనటం మాత్రం సత్య దూరంగానేరదు. అంతమాత్రాన్నే దాన్ని సోషలిజం అనగలమా? బ్రిటిష్ పరిపాలనపోయి, భారతదేశంలో, భారతీయ ధనికవర్గాలు పెత్తనానికివచ్చి, భారతీయ పరిశ్రమల పెంపకంద్వారా, ప్రజల జీవన ప్రమాణం పెరిగినంతమాత్రాన అది సోషలిజం ఎట్లు గాకాలదోఅట్లే, రష్యాలోదీ సోషలిజం అనరాదు. రష్యాకార్మికులకన్నా, అమెరికా, బ్రిటనులలో కార్మికుల జీవన ప్రమాణంజాస్తి. (వారి జీతాలు, భత్యాలు జాస్తి) రష్యన్ కార్మికులకన్నా, అమెరికన్ కార్మికులకు సుఖాలు జాస్తి! ఈనాడు అమెరికా కార్మికుని రష్యాప్రభుత్వం క్రింద వుంటావా? అమెరికా ప్రభుత్వం క్రిందవుంటావా? అని ప్రశ్నిస్తే, 'అమెరికా' పైనే మ్రొగ్గుతాడు! కారణం అక్కడే సుఖమయంగా వుంటుందట!

దీన్నిబట్టే తెలుస్తూంది. రష్యాలో యింకా సోషలిజం యేర్పడలేదనే ఈవిషయం మరికొంత విపులంగా వచ్చేవారం చర్చించుదాం.

"పతిత ప్రజలు"

ఈ వ్యాసం ఈవారం అనివార్యమగు కారణములచే ప్రకటించలేక పోయినందుకు చింతిల్లుచున్నాం. వచ్చేవారంనుంచీ మామూలుగా ప్రకటించుతాం.

ఎడిటర్.

మన ఆహారసమస్య ★

ఆకలి మంటచే మలమల మాడే అనాథలందరు లేవండోయ్!

నేడు మన దేశంలో ఏమూలచూచినా కరువు దేవత విలయనృత్యం సల్పుతూన్నది. బెంగాల్‌లో 50 లక్షలమంది ఆకలిదారులకు ఆహుతి అయినారు. సుమారు ఒక కోటిమంది మరణశయ్యలపై దిక్కీవంగా పడివుంది, మృత్యుదేవతతో, తుది ప్రాణంతో పోరాడుతున్నారు. మలబారులో 20 వేలమంది సరియైన ఆహారంలేక, కలరా మున్నగు అంటువ్యాధులకు ఆహుతియైనారు, ఒరిస్సాలో, గంజాం, దాల పోర్ జిల్లాలలోను, ఆంధ్రలో రాయలసీమ జిల్లాలలోనూగూడా కరువు దేవత తాండవమాడుతూనే వుంది. ఈవిధంగా దేశమంతటా క్షామనృత్యం గోచరమౌతుంది. దీనికి హేతువేమి? మనదేశం రత్నగర్భగదా? పాడిపంటలకు పుట్టినిల్లయిన భారతదేశంలోనే ఆకలిబాధలు ప్రబ్బటిల్లుటకు హేతువేమి? ప్రజలందరు సుజీవనం చెయ్యటానికి గత్యంతరమేది? ఈలాంటి ప్రశ్నలు అందరిని కలచివైచినాయి.

మన పంటల స్థితి.

ఈసమస్యల పరిష్కరించుటకు మార్గం అన్వేషించేదానికి ముందు, మనదేశపు ఆహార పరిస్థితిని తెలుసుకుందాం.

1939-40 లెక్కలప్రకారం మనదేశం పంటలిస్తూ

వరి	257	లక్షల టన్నులు.
గోధుమ	110	,,
జొన్నలు, రాగులు	86	,,
పప్పు ధాన్యాలు	30	,,
ఆవాలు, వేరుశనగ, జీంజేలి వగైరాలు నూనె వస్తువులు	14½	,,

ఆహారపదార్థాల లోటు.

ప్రతిదినం 40 కోట్లమంది ఆధారపడాలన్న మాట. సామాన్యపు రోజులలోనే మన ఆహార పదార్థాలు మనకు సరిపడేవికావు. యుద్ధానికిపూర్వం యేటా యెన్నో లక్షల టన్నుల బియ్యం బర్మానుంచి దిగుమతి చేసుకుంటుండేవారం. కాని బర్మా పతనంతో మనకు అదిగుమతులు బందయినాయి. ఈలోటును భర్తీచేసుకోవాలంటే, అదనంగా కనీసం 180 లక్షల యకరాలైన సాగుచేయవలసి వుంటుందని ఆర్థిక శాస్త్రజ్ఞులు అంచనావేసి చెప్పారు.

మన ప్రభుత్వం అనుసరించుతున్న "గ్రో మోర్ ఫుడ్" పాలసీ యీలోటును భర్తీచేయలేక పోయిందన్నమాటే. ఎందువల్లనంటే దేశం మొత్తం మీద గ్రోమోర్‌ఫుడ్ స్కీముక్రింద 25 లక్షల యకరాలకన్నా అదనంగా సాగుకురాలేదు.

ఈవిధంగా మన కూటికే లోటు యేర్పడితే సింహళద్వీపముకు కూడుపెట్టే భారంగూడా మన మీదనే వేసుకున్నాం. 1943 లో సిలోన్కు 3 లక్షల టన్నుల బియ్యం యెగుమతిచేశాం. యుద్ధాంతరాలలో బాధపడుతున్న అన్నిదేశాలకు ఆహారపదార్థాలు ఎగుమతి చేశాం. (ఈ విషయం కేంద్రశాసనసభలో ఆహారశాఖ కార్యదర్శి పుర్‌గారు 43 లో బయటపెట్టారు.)

సైనిక వ్యయం.

ఇవన్నీ ఇలావుంటే, దేశంశిణకంటూ, సమాయత్తపరచిన సైనికులకు (మొత్తం జనసంఖ్యలో 160 వ వంతు) మొత్తం పంటలో 40 వ వంతు ఖర్చు చేయబడినట్లుగూడ ఆయనే తెల్పినారు శాసనసభలో.

సాధారణంగా యిపుడు సైన్యంలో చేరినవారిలో నూటికి 80 మంది సామాన్యజనమే. వీరి జీవన భత్య ప్రమాణం ప్రజాసామాన్యపు భత్యప్రమాణంలో సగానికి తక్కువగానే వుంటుంది. అంటే మామూలురోజులలో వాడుకనే భోజనం జనసామాన్యం తినే భోజనం విలువలో సగానికి తక్కువే అన్నమాట. ఈ అంచనా ఎట్లా వేయగల్గినామంటే. మనదేశపు సగటు ఆదాయం 60 రూ. వ్యవసాయకూలీల, హరిజనుల సగటు ఆదాయం 20 రూ. మాత్రమే. అంత చిడానికి మూడవవంతు భోజనమే అన్నమాట. కాని లెక్కవేయటంలో ఉదారత్వం చూపదలుచూన్న దనటానికి సగం చొప్పునే లెక్కవేసినాము.

దీనివల్ల తేలేదేమిటంటే! ఇపుడు మిలిటరీలోచేరినవారు, ఇండ్లవద్ద తినే ఆహారపదార్థాలకు రెట్లు తింటున్నారన్నమాట.

ఈ విధంగా మన ఆహారపరిస్థితిలో (1) బర్మా దిగుమతులు బందవటంవల్ల (2) విదేశాల యెగుమతులవల్ల. (3) సైనికవ్యయం వల్ల మొత్తం ఆహారపదార్థాలలో తక్కువభాగం మాత్రమే ప్రజలకందుబాటులో వుందన్నమాట, ప్రొఫెసర్ రాధా కుమార ముఖర్జీగారు 1943 పంట అంచనావేస్తూ ఈయేడు వరదలువగైరాలవల్లనైతేనేం, మరెందువల్లనైతేనేం, సుమారు 480 వేల టన్నుల గోధుమలు, 8024 వేల టన్నుల వరి కొరత యేర్పడుతుందని తెల్పారు. ఈవిధంగా ఆహారపు కొరతయేర్పడింది! వీటికితోడు (1) రవాణా సౌకర్యాలు. (2) దొంగమార్కెట్లు—నిలవలు—ఈరెండుకారణాలవల్లనే ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని కొందరు అంటారు. ఇంకొక ముఖ్యమైన కారణం. ప్రజలెవ్వరికీ కానరాని కారణం. అతి గొప్పదైనది ఒకటి వుంది. అదే అధికోత్పత్తిలాభమనే ఆశనది. ప్రధానమైనకారణమే అది.—(వీటి విషయం వచ్చేవారం)

ప్రజలమధ్య నిలబడి ప్రజలను మెప్పించలేక ప్రజాసేవకులపై 'పంచమాంగదళ'మని పోలీసులకు రిపోర్టు!

పుత్తూరు తాలూకా కమ్యూనిస్టు ప్రముఖుడు గోవిందస్వామి వింత ప్రవర్తన.

నెల్లూరుజిల్లా యూత్ కాంగ్రెస్ వర్కరు చెరుకూరు రామిరెడ్డి, చంగల్పట్టుజిల్లా యూత్ వర్కరు నారాయణస్వామినాయుడు, ఇద్దరూకలసి చంగల్పట్టు జిల్లాలో 15 గ్రామాలలోను, చిత్తూరుజిల్లా పుత్తూరు తాలూకాలో 20 గ్రామాలలోను ప్రచారంచేసిన సందర్భంలో వారికి జరిగిన అనుభవమిది.

పుత్తూరు తాలూకా గ్రామాలలో ప్రచారంచేసుకుంటూ 'చింతకాల్వ' అనే గ్రామం చేరుకున్నారు. వూళ్లో మీటింగు పెట్టాలంటే 'గోవిందస్వామి' అనే కాంగ్రెసాయన్ను కనుక్కోండి అని కొందరు సలహాయిచ్చారు దానిమీదట నిరిద్దరూ గోవిందస్వామి గారియింటికివెళ్లి తామువచ్చిన పనినిగూర్చి తెల్పారు వారితో మర్యాదగానైనా మాట్లాడక, [illegible]గారు "మీరు జమీన్‌రైతు మనా. కమ్యూనిస్టులుగారు కాబట్టి మావూళ్లో మీటింగు పెయ్యటానికే వీలు లేదు" అని మొరటుగా సమాధానంచెప్పారు.

ఓహో ఇది 'రెడ్ విలేజి'లాగా వుందే—ఏమైనా సరే యిక్కడే మీటింగువేసి, కమ్యూనిస్టులు తగిలించుకున్న కాంగ్రెసు ముసుగు తొలగించి, వారి నిజస్వరూపం ప్రజలకు చూపాలి—అనే పట్టుదల ప్రచారకులిద్దరిలో మరింత యెక్కువైంది.

గ్రామంలోకివెళ్లి మరికొందరు పెద్దలకు తాము వచ్చినపని, గోవిందస్వామిగారు జరిపిన మర్యాద విన్నవించారు. ఒక పెద్దాయన యిలాఅన్నారు.

ఏమి పెద్దమనిషి?

"గోవిందస్వామినాయుడు ఏమి పెద్ద మనిషి? గ్రామం వుమ్మడిసొమ్ము, ఆయన దగ్గరవుంచితే, దాన్నికస్తా ఏదోపార్టీ పండుల దానికి ఇచ్చానన్నాడు. ఆయనవద్దంటే మీటింగు ఆగటమేనా? మీటింగు జరిపించి తీరుతాం. ఆయన్నా పిలువనంపుతాం. అయినరాడులు అయినా చెప్పుతుంటాడు." అని మీటింగు జరిపించటానికి పంకజం కట్టుకున్నారు.

సాయంత్రం మీటింగు. గోవిందస్వామిగారిని పిలువనంపినా మీటింగు చాయలకే రాలేదు. సభలో రామిరెడ్డి, నారాయణస్వామిగారలు "కమ్యూనిస్టులు కాంగ్రెసును ఏవిధంగానూ బలపరచటం లేదని, కాంగ్రెసు నాయకులంతా జైళ్లలోవుండి, కాంగ్రెసు సందేశం పల్లెగ్రామాలకు సరిగా చేరని యీ సమయంలో, తమదే కాంగ్రెస్ సందేశం, అని అమాయిక ప్రజలను మోసగించుతున్నారని" వివరించి, "ప్రజలందరూ జాతీయ భక్తులనే బలపరచాలని" కోరినారు.

ఎప్పుడో జైలుకుపోతే...

గ్రామస్థులు కండ్లు తెరిచారు. "వెనక ఎపుడో జైలుకువెళ్లి వచ్చినందున నాయుడు కాంగ్రెస్ అనుకున్నాంగానీ నేడు అసలు సంగతి తెలిసింది. ఇలాంటిమోసం జరుగుతున్నదని నేడు తెలుసుకున్నాం. ఇక తగుకీత మెలుకువగానే మెలగుతాం నాయనే" అని ఒక ముసలాయన అన్నాడు. ప్రజలందరిలోనూ అదేభావం ప్రతిబింబమైంది.

"మేమంతా కాంగ్రెస్ నే బలపరుస్తాం. గాంధీజీయే మా నాయకుడు. కమ్యూనిస్టులకు యిక మా గ్రామాలలో పుట్టగతులుండవు"అని సభికులంతా ప్రజలు అంటున్నారు.

పోలీసు రిపోర్టు.

ఇదంతా తెలుసుకొని, నాయుడు కీర్తించిపోయాడు. తన 'రాజ్యం'లోకివచ్చి, తన 'రాజరికానికి' చేటు తెచ్చిన ఈ రామిరెడ్డిపై పగసాధించాలని పన్నాడు. మొదట్లో "నిన్ను అరెస్టుచేయిస్తా"నన్నాడు. దానికి 'చింతకాల్వ' రైతులే "మన గ్రామాలలోవుండగా అరెస్టయ్యాడంటే, అది నీ ఖర్మమే అవుతుంది. ఆతర్వాత ఫలితం నీకు అనుభవంలోగాని తెలియదు" అని జవాబుచెప్పారు.

ఇక ఇదిగాదుపద్ధతి. మాయోపాయం పన్నాడు." ప్రజలమధ్య నిలబడి, తన పాలసీని ప్రజలకుచెప్పి, ప్రజలను మెప్పించలేక, తన బండారాన్ని బయటపెడుతూన్నందున "జమీన్‌రైతు అయిన రామిరెడ్డిగారు అనుకూలంగాను,మన ప్రభుత్వ యుద్ధకృషికి ప్రతికూలంగాను గ్రామాలలో ప్రచారం చేస్తున్నా"రని (ప్రజాసేవకులపై పంచమాంగదళమని) పోలీసులకు రిపోర్టుచేశాడు!

(ఒ. వి.)

భావకవిత

(ఉగాదిసంచిక తరువాయి.)

సాహిత్య స్థాపకి,

శ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు

కవిత :—

ఉ॥ హృదయము వాచకోక తరశేకల రెండును బల్లనైల చే
యుదురె విశాలయంబుల ? ఏ దూహ చెయుంగ నెట కావ్యనైజగో
విదిత యనంగ ? గావ్యమన వేదము శాస్త్రము విప్పిచెప్పఁగా ?
అది కళ ; తద్గతిన్ సహృదయత్వ ముదుండె గ్రహింపఁ జాలెదున్.

ఉ॥ అనుకరణంబు కూడ తనియాడిరి, వాంఛ్రికిఁ బోల్తమండి యు
య్యనుకరణంబ గాక నిజమైన స్వతంత్రత చెప్పనోలు ? ఏ
దను లగునన్నయాదులను దా రనుకర్తలు గాక యున్నరే ?
వినవె విధాతసృష్టియు నవీనము కా దను వైదికప్రథన్॥

సీ॥ పాడిచిన దే మహాత్ముఁడు తిక్కకవియయ్య వ్యాసోక్తిరమఁ గొంతెనఁగిరె గాక,
తెల్లవార్చిన దేమి తివుల శ్రీనాథుండు హర్షాద్యనర్ఘ పదానుసేవి,
పింగళించిన దేమి పెద్దన్న విష్ణోదుగారి లోకటిరెండు గడిపెఁగాక,
సారించినది యేమి సరి భాస్కరాదుల ప్రాచేతసప్రభ పార్శ్వపరుల.

తే॥ అప్పరెసుఁగుల వా, శృంగారోష్ఠములవారు, బంధచిత్రవారు, గర్భములవారు,
వీరలే కద నీ మెప్పు వీరవరులు ? భావకవుల కిమాత్రంపుఁ బనయులేదెః.

ఉ॥ కతిపయశల్లసంగ్రహన కౌశలమే కవనం బటయ్య ? వ్యా
కృతియును ఛందముం జెడమియే పరమార్థ మటయ్య శైలతన్ ?
వితతరసానుభూతి యొదవించిన నిర్వృతి, పారవశ్యనం
గతిఁ గలిగింపకున్న, నది కావ్యమె ? యాతఁగనుం గవీంద్రుఁడే ?

కా॥ జారియాస్యం కొక్కుఁ దొక్కుదుపుఁ దోఁటప్రాదికిన్ శ్లేషరే
ఖాతంత్రజ్ఞరి కొక్కుఁ దొక్కరుఁ దలంకారాళి కిల్లీ ట్లువి
వ్యాకులిగారి, ఘటిల్లనే యొకఁడు కావ్యంత ప్రసూన్నద్రిదేఁ
జేతం బుబ్బట లూఁపవోపు కవితా శ్రీపాత్రుఁ డీనాటికిన్.

మ॥ ధ్వనికాప్రంబని శబ్దకాష్ఠమని ఛందశ్శాస్త్ర మంచున్ రసం
బను స్వచ్ఛందతఁ బాజనీని నియమంబుల్ పెట్టి, మైనింద సిం
చిన భూషావళిచే నిసర్గమృదు రోచిన్ గప్పి, శబ్దంపుఁగ
న్నను గాట్టలు కదల్పరేవి ప్రతిమన్ గావింపరే. పూర్వులల్.

కా॥ ఆ పూర్వన్నయి కం దెటో వెలసెఁబో యాంధ్రింపన్నిట్టిగా
కీనంపన్నులు రెడ్డిగా రొకరు రక్తిం జెప్పనందాఁ శుఁ ద
బ్రాదిక్యంబు నెరింగిరే నృపులు విద్యావృద్ధులున్ బుద్ధులున్ ?
గా పంతేవి నవత్వ మున్న నది ప్రాఙ్మర్యాదకున్ లోటుగా ?

ఉ॥ "కేవలకల్పనా కథలు కృత్రిమరత్నము" లన్నవారి మే
ధావిభవంబు నేమన ? మతంబునకున్ "గళ" వంటక త్తెయా ?
పావన వృత్తవుంగళరె వర్ణములా ? మరి కావ్యనాయకున్
దైవత మట్లు తీర్చ వలెనా ? స్పృహణీయ గుణైకరాశిగాన్॥

ఉ॥ ఆ నవలల్ కథానికము లయ్యయి నాటకముల్ ప్రబంధముల్
పూనిక నాంగ్లవాఙ్మయమునఁ బోశల రెంత రసానుభూతి, న్యాం
తానకుఁ గొల్పి వింతయువనంబులకున్ బతికిన్ దరద్యునో ?
యా నెచి మీ తెలుంగువిరె ? యట్టి తెలుగు స్వవస్తు లాలసన్॥

తే॥ వింతమున కాలెదరుగాక, భావకవుల హృదయమర్మముల్ మాత్ర మీ రెఱుఁగనిరియుఁ
గొనరి, సదుతించువాని మేల్కొలుపవచ్చుఁగాని నిద్రించువాని నెవ్వానితరము?

(సశేషము)

పంక్తి టుఁడు : —

"ప్రజలే బుద్ధి చెప్పారు"

కోనూరివారిపాలెం విషయమై ప్రజాశక్తి కోరలు :

"12 తేది ప్రజాశక్తిలో నైర్తికక్రింద మార్చి 30 తేది దివి తాలూకా కోనూరివారిపాలెం బుర్రకథ పటసుగాక్ప సత్యేతరమును వ్రాతలు ఎవరిని మోస గించుటకో అర్థం గావటంలేదు.

సభలో దివి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులయ్య అంధ్రరాష్ట్ర రైతుసంఘం (రిజిస్టర్డు) మైదుమ్మ అధ్యక్ష పోస్తుంటే, యలేశ్వరపు కృష్ణమూర్తిగారు లేచి, పదినిముషాలు అవకాశం యివ్వవలసిందిగా కోరారు. 'పిన ఉపన్యాసం ఉపన్యాసాలు' అన్నం దుమ అంగీకరించి స్వాగుతున్నారు.

కాని కథానంతరం ఉపన్యాసానికి అవకాశం లేకుండా, (ఉపన్యాసం జరిగితే కమ్యూనిస్టుపార్టీ బండారం బయటపడుతుందిగా) లాంతరు దేశబుచ్చి కొని, కామరేడులు కిరసనాయలు ఖర్చు మేము భరించుతాం, ఉపన్యాసాలు, వాదోపవాదాలు కానీ యుండి అని కేకేస్తున్న ప్రజాసముదాయాన్ని లెక్క చేయకుండానే పారిపోయారు. ఎవరు ఎవరికి బుద్ధి చెప్పినట్లు అన్నమాటో? ఈవిధంగా యదార్థాన్ని మరుగుపుచ్చి తెలుపు నలుపుచేసే ప్రవృత్తిని ప్రజాశక్తి మానుకొని, యదార్థాన్ని ప్రకటించటం నేర్చుకోవాలి" అని ఆగ్రామస్థుడు ఒకాయన వ్రాస్తున్నాడు.

పశ్చిమ గోదావరిజిల్లాలో మట్టపర్రు, పోడూరు, అత్తిలి, అజ్జరం గ్రామాలలో పోలీసులు కాంగ్రెస్ వారుల యిళ్లను సోదాచేశారు. ఏలూరులో మాకే వెంకట నారాయణగారిని అరెస్టుచేశారు.

మైకా గని కవులుకు యిచ్చుట

జి॥ మీ॥ ము॥ కోర్టులో

Os 427/42

తీసుపైన నేను రాపూరు తాలూకా సురిగేరులో పై నంబరు పార్టీలకు పూర్తి హక్కుగల "శ్రీ వెంకట రమణవిలాస్" మైకా గనిలో మూడుసంవత్సరములకు కవులు హక్కు నెల్లూరులో వాద పోస్టాఫీసులోన్స, 321 నెంబరు యింటివద్ద, మే 4 తేది యీలం వేయుదురు. కావలసినవారు పాట పెట్టవచ్చును.

నెల్లూరు 21—4—44 } కె. సూర్యనారాయణ, రిసీవరు (స్వీపరు)

నోటీసు.

కావిగిరి డిస్ట్రిక్టు మునసఫ్ కోర్టులో

E. P. 438/43. O. S. 194/39.

వాద్లు:- కనమర్లపూడి లక్ష్మీనరసింహం వగైరా

ప్రతివాద్లు:- దాటికొండ వెంకటరమణయ్య మైనరు గార్డియన్ తాత చెన్నారెడ్డి శేషయ్య వగైరా—

యీనెంబరున 2-3-8 పంక్తి ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి యీలంముగా విక్రయించుటకు కోరి పిటి షన్లు దాఖలుచేసు కొన్నందుకు నోటీసులకుగాను తే 23—6—44 దీకి వాయిదా వేశియున్నారు. వాయిదారోజు కోర్టువారికట హాజరయి ఆక్షేపణ తెలుపుకోవలెను.

ఎస్. సత్యనారాయణ, అడ్వకేటు.

నోటీసు.

కావిగిరి డిస్ట్రిక్టు మునసఫ్ కోర్టులో

E. P. 437/43. O. S. 181/39.

వాది:- కనమర్లపూడి గురవయ్య

ప్రతివాద్లు:- దాటికొండ వెంకటరమణయ్య మైనరు అయినందున గార్డియన్ తాత. చెన్నారెడ్డి శేషయ్య వగైరా

యీనెంబరున 2-3-8 పంక్తి 10 ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి యీలముగా విక్రయించునట్లు కోరి పిటిషను దాఖలు చేసుకొన్నందుకు నోటీసులకుగాను తే 23—6—1944 దీకి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు కోర్టువారికి హాజరయి ఆక్షేపణ తెలుపుకొనవలెను.

ఎస్. సత్యనారాయణ: అడ్వకేటు

నిరాశ జెందకండి

ఉబ్బసము అను భయంకర పిశాచమునకు ఆహుతియై కృశించు విద్యార్థులకు కల్పవృక్షమువంటిదేవ్యాధి తెలిసికొనుడు.

డా॥ టి. రామచంద్రరావు,
మిరియాల పాలెం, ఒంగోలు.

మీ ఆరోగ్యానికి గ్యారంటీ ! ★

శక్తిమాత్ర

(డాక్టరు పరీక్షితగినది)

బలము, ఆరోగ్యము, జీర్ణశక్తి, తేజస్సు, దీర్ఘయౌవనము, ఆనందము ప్రసాదించే శక్తి ప్రదాయిని శక్తిమాత్ర (రేహ్యం) 20 రోజుల టిన్ను 2 రూపాయలు మాత్రమే.

సూరజ్ ఫార్మసీ,
వాచర్ మిశానేం : : మద్రాసు.

నెల్లూరు, కృష్ణ, గుంటూరు, గోదావరి, వైజాగ్ జిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :—
రాధాకృష్ణ బ్రదర్స్,
గూడూరు (నెల్లూరుజిల్లా)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్మల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 5—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నాణ్యత బడసింపొందిన వస్త్రాలయం

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు : : నెల్లూరు

కృష్ణా అండ్ కో.,

యక్సెల్లర్సు etc., ట్రంకురోడ్డు
(పాత్యాబ్రిడ్జిన) నెల్లూరు.

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములు స్టేషనరీ సామానులు రోజ అవసరాల ఎవరికి యే రకము కావలసినను దొరకును.


గనో - అరిపటి

గనోరియావలన బాధపడువారి పాలిటికిది సంజీవి వంటిది. అపూర్వమైన దేశీయ మూలికంతోను, వంగం, శిలాజిత్, కర్పూరం మొదలగు వస్తువులతో చేయబడినది. అతినమ్మకమైన మందని హామీ యివ్వగలము.

సోల్‌ఏజెంటు:
బి. ఎస్. రంజన్ అండ్ కో.,
పో. బా. 1223, మద్రాసు.



HARANATH BABA & Co.,
72, Mungamurivari St.
NELLORE.
*
Dealers in Oil Engines, Steam Engines, Mill stores, Pumping sets, Pipes, Belting, Dynamos etc.



చైనా డాక్టర్ షఫ్యాజీగారి దంతవైద్యశాల

కృత్రిమ దంతములు ఒక్కొక్కటిగాను పూర్తి సెట్టుగాను కట్టబడును. ఇవిగాక బంగారు, వెండి పళ్లు కృత్రిమదంతములతో జతపరచి కట్టబడును. ఇవి అసలు దంతములవలె నుండుటయేగాక నోటిలోపల ప్లేటు ఏమియు వుండదు. భోజనము చేయుటకు యెప్పటివలెనే సౌఖ్యముగ యుండును. అన్ని విధములైన దంతవ్యాధులు శాస్త్ర సమ్మతముగా చికిత్స చేయబడును. దంతములు నొప్పిలేకుండా తీసివేయబడును.

ఒకసారి దర్శించిన మీకే తెలియగలదు.

కోమలవిలాస్ మిద్దెమీద : : ట్రంకురోడ్డు : : నెల్లూరు.

వెంకటగిరి, మహా రాజకుమార్‌గారి పారువేట

1937 లోనో? ఓట్లీవ్వమని అడగడానికొచ్చాను. ఈవేళో? బకాయి బాకీ లివ్వమని అడగడానికొచ్చాను"

ఇవి మాటలుగావు. రాజప్రతినిధి మహారాజ్‌కుమార్‌గారి స్వంత నోటినుండి జారిన వాగమృతధారలు.

అంటే—ఆనాడు శాసనసభకు రైతుల ప్రతినిధిగా జమీందారైన తానేపోయి రైతుల నెత్తిన మూనె వేయడానికి ఓట్లీవ్వమని అర్థించడానికి ఆనాడు రైతుల యిండ్లముందు కొచ్చాడనీ, ఈనాడు బక్కచిక్కి శిస్తులు కట్టలేని నాదారి రైతుల కొంప గోడీ దిగ్గొరిగించడానికి వచ్చాడని మనం అర్థంజేసుకోవాలె. అంతేగాని చెరువులు తెగి, జలాధారములు పాడయి లబో దెబో అని మొత్తుకొనే రైతుల దాగోగులు విచారించడానికి రాలేదన్నమాట.—

"అల బెంగ్పూరు పురంబులో, నగరిలో, ఆ రాజసౌధంబు దా
పల లాల్బాగు వనాంతరంబుల............
........పలావు భోజియగు రెండో రాజపుత్రుండు వి
హ్వల రైతాంగము పాహి పాహి యను కుయ్యాలించి సంరంభియై.

కరికింజెప్పడు, గుజ్జుముంబిలుప దా కార్ డ్రైవరుం జీరడు
ద్ధురతా కొంపకు ముప్పుదెచ్చిన మహాద్రోహాత్ము గోపాలునిం
దరికింజేర్చడు, ఆడపావలతో సుంతైనా ముచ్చట్కాసల్పకే
యరికెణా చెర్వుల కట్టలుం దెగిన రైతుల్బ్రోవ నుత్సాహియై.

తనవెంటా మరి క్యాంపు క్లార్కు, నవలా తహ్సీలుదా ర్వానివెం
టను పేష్కారును, యింజనీరు, వెనకా దస్త్రంబుతో వంటుదా
రును ఆవెన్క పకీరు, మున్నుగలవా రుప్పొంగి తావచ్చిరో
య్యన సంస్థానమునందు నుండగలవా రాదాల భూపాలముణా."

బాలిరెడ్డి పాళెం

బోర్డు స్కూలువద్ద శ్రీవారి నిమిత్తం ప్రత్యేకంగా పందిళ్లవేసి అలంకరణాదు చేయబడెను. తారణ, చైత్ర, బహుళషష్టి శుక్రవారముకు సరియగు ఏప్రెలు 14 తేది పగలు 11-45 గం॥కు మహారాజ్‌కుమార్ గారు విచ్చేసిరి రెవిన్యూ ఇంజనీరుతోటి. శ్రీవారిని ఎదుర్కొనివారిని వికిడికి తీసుకవచ్చిరి. దుప్పూరు సుబ్బరామిరెడ్డిగారిచే పుష్పమాలాలం కృతులైరి. 3 గం॥ లవరకు విశ్రాంతి—

అర్లంపాడు రైతులుదప్పు తక్కిన కర్లపూడి, ఉత్తమ నెల్లూరు, బల్లవోలు, పుచ్చలపల్లె, దొరువు కట్ట, కొండూరు, గంగనపాళెం మున్నగు రైతులంతావచ్చారు. ముందు దుప్పూరు సుబ్బరామిరెడ్డి, వరదారెడ్డి మున్నగు బడాబడాలను ఒక్కొకరొక్కరినేపిలిచి ఏంవరాలుకావాలోఅడగమన్నారు. తూపిలి చెర్వుకట్ట రిపేరు చేయించమనీ తూములు దాగా కట్టించమని, పులి కాల్వలోనుంచి సప్లయి చానలు త్రొవ్వించమనీ అడిగారట. అవంతా సభలో చెపుతానన్నారు.

తర్వాత నర్సుసుబ్బరామయ్యగారు నిరిపించిన మన్నారు పోలూరు భోగం మేళం ఆడిపించారు. "రసహీనమైన వారస్త్రీలు ముంగలతాచెయ్" అని నృత్యం సలిపారు, అందరు ఆనంద పరవశంలో నిమగ్నులై పోయినారు. పిమ్మట శ్రీవారి—

ఉపన్యాసం

ఉపన్యాససారం:—"ఈవూరికి రావడం యిది రెండోమాటు. ఓట్లు యివ్వమని అడుగుటకు ప్రథమ పర్యాయం, బకాయీలన్నీ సక్రమంగా చెల్లించాలని అడుగుటకు యిది రెండో పర్యాయం వచ్చాను. యుద్ధకారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుటచే సంస్థానం ఖర్చులకేవాలాయిబ్బందిగావుంది. పూర్వం ధాన్యం ధర తక్కువగావున్నప్పుడు రు 1 కి 0-2-0 లు తగ్గించి తీసుకున్నాం. ఇప్పుడు ధరలు పెరిగినా మామూలు శిస్తులే అడుగుతున్నాం. వరుమానం పెరగలేదు. ధరలు మాత్రం పెరిగినందున ఖర్చులు ఎక్కువై సంస్థానానికి యిబ్బందిగావుంది. శిస్తులు సక్రమంగాచెల్లించనందున దావాలు పెరిగి ప్రత్యేకకోర్టు పెట్టవలసి వచ్చింది. కొందరు బకాయీలకు భూములసైతం గోల్పోతున్నారు.

తూపిలి చెర్వుకాల్వ విషయం:—ఈ సంవత్సరము అధికవర్షాలవల్ల చాలా చెర్వులు తెగిపోయినవి. వాటి రిపేరికై లక్షరూపాయలు బడ్జెట్ వేసుకొనియున్నాము. కాన అన్ని పనులు ఒకేమాటు చేయలేము. 10 సం. ల స్కీమొకటి తయారుచేస్తున్నాము. దానిలో అన్ని చెర్వుల రిపేర్లున్నూ జరుగగలవు" అని చెప్పిరి.

దేవాలయమునకు ఏదైనా ధర్మముగా శాశ్వత ఏర్పాటు ఏమన్నాచేస్తానన్నారు. మన్నారు పోలూరు భోగంమేళంబాగా ఆడినందుకు ఆదేవాలయ ఫండు నుంచే రు 50 లు యినాం యిస్తామన్నారు. గ్రామ రికార్లందరు శ్రద్ధగా పంచాయితీచేసి వసూలుకు తోడ్పడమని చెప్పారు. వందనములతో సభ ముగిసింది. కారులో తుర్రున సూలూరుపేటకు వెళ్లిరి.

(సశేషము)

పోట్లపూడి - హరిశ్చంద్ర.

—:0:—

ఇది పల్లెటూరు. విద్యాగంధం తక్కువ. అంతా రైతుబిడ్డలైనందున వ్యవధిగాని, పరిశ్రమకు అవకాశంగాని ఉండజాలదు. అప్పటికప్పుడు పొలాన్నుండి వచ్చి బురద గడుక్కొని రంగుబూసుకున్న రకం. ఇట్టుండీగూడా ఎంతో విజయవంతంగా నడిపారంటే ప్రశంసార్హమే.

పోర్షను శుద్ధంగా చదవడం, గర్వంచంపుకొని భయంలేనటించడం, వీరి కృషికిదోహదమిచ్చాయి. అందరూ మొత్తంమీద దక్కగానే నటించి రక్తి గట్టించారు.

ఇరువురు హరిశ్చంద్రులు రథంబాగానే లాగారు. కాటికాపరి పూర్వంకంటే ఎంతో మెరుగు. చంద్రమతి రానురానుబాగా రక్తిగట్టింది. నక్షత్రకుడు అతిశేరాడు. నారద, వీరబాహువు, లోహిత, కలహకంఠ, విశ్వామిత్రుడు, వీరు వారసేల అందరూ బాగానేనటించారు. మిస్‌లీల పాట, డ్యాన్సు, పరవాలేదు. మొత్తంమీద నాటకం శోభిల్లుతుంది.

కళాభిజ్ఞులగు ఆదిపాల కృష్ణయ్య, కళాభిమానియగు యిందుపూరు కోటయ్య, వీరిద్దరూ యిచ్చిన ప్రోత్సాహం. యిందుపూరు వెంకయ్యచూపిన ఆదరం వీరి కృషిని ముందుకు నడపగలవు. త్వరలోనే సమాజీకులు చిత్రనళీయంప్రదర్శించనున్నారు. ఎల్లరు వీరిని ప్రోత్సహింతురు గాక.—చిత్రగుప్తుడు.

ముఖ్యవార్తలు

పాతమోటారుకార్లను రాష్ట్రీయ కంట్రోలరు అనుమతిలేనిదే అమ్మరాదని ప్రభుత్వ ఉత్తర్వు. ఇట్టివి మనదేశంలో 70 వేలున్నవట.

* * *

బొంబాయి అగ్ని ప్రమాద సందర్భమున ప్రభుత్వ నిషేధించిన బొంబాయి సెంటినెంటల్ పత్రికను తిరుగ ప్రచురించుటకు అనుమతించిరి.

* * *

బొంబాయి అగ్ని ప్రమాద సందర్భమున 100 కోట్ల రూపాయలు నష్టముంటుందని అంచనా.

* * *

25 తేది సాయంత్రం మద్రాసులో మిలిటరీ లారీ ప్రమాదంవలన పోస్టు మాస్టరు జనరల్ రహిమాను సాహెబుగారు మరణించిరి; టెలిగ్రాఫ్ డైరెక్టరు మాత్రం గాయములతో చికిత్సనందు చున్నారు.

* * *

బెజవాడలో జాతీయవార సందర్భమున 13 తేది రాజకీయసభ జరపినందుకు అరెస్టు చేయబడిన 23 మందికి తలా 4 మాసాలు శిక్ష, రు 200 లు జుల్మానా చెల్లించనిచో మరి రెండునెలలు శిక్ష విధించిరి. సి. క్లాసు. ఇందులో 6 గురు స్త్రీలుకూడా వున్నారు.

ఏనుగ రాఘవరెడ్డి పేర శిలా ప్రతిమనువేయుడు

కీర్తిశేషులైన ఏనుగ రాఘవరెడ్డిగారి ఫోటోనాడ రావిన నెల్లూరు పురమందిరమున ఈనెల 28 వ తేది సాయంత్రం అడ్వకేటు జనరల్ రాజమన్నారుగారిచే ఆవిష్కరణ కావింపబడునని తెలియుచున్నది.

లోకములో జరిగిన యజ్ఞములన్నిటి కంటెను ధర్మరాజుచేసిన అశ్వమేధ యాగము అతిశయించియుండెను, కురుక్షేత్ర విజానీతన్యవృత్తితో జీవించుచుండిన బ్రాహ్మణుకొరకు న్యాయముగ సంపాదించి కుచిగజేసిన ఒక శేరు పేలపిండిని అతిథికి సమర్పించి కుటుంబమంతయుస్వర్గమలంకరించినది. పై యజ్ఞము దీనికి సరిపోలేదని నకులోపాఖ్యానమెరిగిన వారందరికిని విదితమే. రెడ్డిగారి జీవితము అంత పరిశుద్ధమైనదనివారి నెరింగిన వారందరికిని దెలుసును. విఖ్యాతపాలకులైన నరపకవి మోచర్ల రామకృష్ణయ్యగారు 7 సంవత్సరముల క్రిందవ్రాసిన పద్యమును, స్మారక సభలో అక్కరాజుగారుచేసిన ఉపన్యాసమును చూచి కులస్థులగు రెడ్డి ప్రభువులు ఒక శిలా ప్రతిమను సింహపురి పట్టణమున ఏర్పాటు చేయగోరెదను.

మద్రాసు
25-4-44 —వాకాటి వీరరాఘవరెడ్డి.

యాలం నోటీసు

శ్రీ దుప్పూరు నారాయణరెడ్డిగారి కోట ఆఫీసు. కోట

చీనీ, మామిడి, మొదలగు యు 18-16 ట్లు తోపుల ఫలసాయం.

రకాలు:—చీని, మామిడి, సపోటా, బెంకాయ, పనస, కిచ్చిలి. పంబరపనస, జామ, మంచినిమ్మ, దానిమ్మ, వగయిరా—

నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా కోట వాస్తవ్యులు శ్రీ దుప్పూరు నారాయణరెడ్డిగారి రాటాకూ. కోటగ్రామంలో, రైస్‌మిల్ ప్రక్కనవుండే చీనీతోపు యు 6.0 లు—

ఇందులో కాపుకొచ్చిన చీనిచెట్లు సుమారు 140. బెంకాయచెట్లు 90. కిచ్చిలిచెట్లు 40. వగయిరాలున్నవి.

బలసతోపు యు 12-10 ట్లు. ఇందులో పూర్తిగా అన్నిరకాల మామిడిచెట్లున్నవి.

యాలం వివరం.

సదరు యు 18.16 ట్ల తోపులలోని అన్నివిధములగు యిరుగారుఫలితములు ఏకసాలుకు 1944 సం॥కు మాత్రం వేలంద్వారా విక్రయించబడును.

తే 15-5-44 ది పగలు 11 గంటలకు కోటగ్రామములో ధనలక్ష్మి రైసుమిల్లువద్ద బహిరంగముగా వేలము జరుపబడును. వలయువారు పైప్రకారం హాజరై పోటీచేయవచ్చును. వేలం షరత్తులు వగయిరాలు యీక్రిందివారివద్ద తెలుసుకోవచ్చును. పోటీచేయ తలచువారు ముందుగానే తోపులు వగయిరాలు చూచుకొనుట మంచిది.

వేలముషరత్తుకు లోబడి పాటలుపెట్టుటకుముందే మేము నిర్ణయించు మొత్తములు డిపాజిట్‌చేసి పాటలు పెట్టవలెను. పాట ముగియగానే ఆఖరుపాటమొత్తం ప్రథమ డిపాజిట్‌పోను మిగత పూర్తిగా చెల్లించవలెను.

అడ్రసు:
మేనేజరు, D. N. R. కోట ఆఫీసు.
కోట, గూడూరు తా॥ నెల్లూరు.

పాశెపు దశరథరామరెడ్డి,
MANAGER.

ఎల్లప్పుడు సాకమ్మాస్ కాఫీ వాడుడు

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ స్టోర్సు :
ఎస్ప్లనేడ్ మదరాస్ : : ట్రంకురోడ్డు నెల్లూరు

మిషనరీ.
ఆయిలు ఇంజనులు. 110 D. C. డైనమోలు. వైరాగనులకు కావలసిన మిషనరీ సామానులు సప్లయిచేయబడును.
యస్. యల్. రావు.
188 గోవిందప్పనాయకువీధి. మద్రాసు.

బెజవాడలో భారత హిందూసభ కార్యదర్శి సవర్కర్‌గారి సభకు అనుమతి నివ్వనందున జరగలేదు.

పల్లెటూళ్లు

మాతా కస్తూరిభవన శంఖుస్థాపన

గూడూరు మహిళాసంఘమువారు కస్తూరిదేవి భవన శంఖుస్థాపన మహోత్సవమును పెద్దాడి మహాలక్ష్మమ్మగారిఅధ్వర్యమున గూడూరు డిప్యూటీకలెక్టరు ధర్మపత్ని అంబుజమ్మాళ్ గారిచేతయధ్రవముగాజరిపిరి. శ్రీగాలిశ్రీదేవమ్మ 'విదుషి'(అలహాబాదు) గారు సంఘాభివృద్ధినిగురించి మాట్లాడుచు, మహాలక్ష్మమ్మ గారు అధ్యక్షురాలైనదాది సంఘాభివృద్ధితెందినారి కృషివల్లనే నేటి సుదినము చేకూరినది. ప్రస్తుతము సంఘమువారు హిందీ, ఇంగ్లీసు, కుట్టుపనులు సంగీతము మొదలైన పరిశ్రమల ప్రోత్సహించుచున్నారు. వారికి స్వంతభవనములేనిది కొఱత. అయ్యది ఉదారుల సహకారంతో నెరవేరుతుందని ఆశించిరి. పిదప డిప్యూటీ కలెక్టరు ఏ. నరసింహాచారిగారు యెల్లరను ఉత్సాహింపజేయుచు ముచ్చటించిరి. ఈ గ్రామములో నేటివరకు స్త్రీల క్లబ్ స్వంతభవనములేదని వినుటకు చాలా ఆశ్చర్యపడుచున్నాము. మహాజనముల సర్వతోముఖ అభ్యుదయమే దేశోన్నతికి ప్రథమసోపానమనిముచ్చటించిరి. కాఫీ ఫలహారంబూలాదులతో వచ్చినవారలను సంఘాధ్యక్షురాలు సత్కరించిరి. మంగళ వాద్యములతో సమావేశము ముగిసినది. —(స్వ. వి.)

పల్లాయపాళెం

ఈ మధ్య ఒక బుధవారం శ్రోత్రియందారుని హర్కారులు తన పశువులను హరిజనుల ఉలవ చియ్యల్లో తోలితే ఆ హరిజనులిద్దరు ఆ పశువుల దొలం బయటకుతోలారు. తత్ కారణంబులో ఆ హర్కారులిరువురూ ఆ హరిజనులిద్దరిని మునసబు వద్ద హాజరుపెట్టగా మునసబుగారు వారిమీద వది కొట్టి తనే పరవశుడై నేలగూలంగా మంత్రబృందమనే ప్రక్కనున్న తన పరివారమువారిని కుర్చీలోకూర్చుండబెట్టగా-తెప్పరిల్లి-ఆవేశమంతరించక నానా చండాలము చేయించినపుడంటివాడాయెను.

ఇది కలికాలము : పూర్వం రామరాజ్యంలో మాదిరి పరిపాలిస్తే యెట్లా స్వామీ ?

—ఇంకో హరిజనుడు.

పిడూరు

చదువుచెప్పే అమ్మగారూ !

బ్రంకుపోస్టు లాలీల గ్రామానికొస్తె ఎంత భయమో! అంత భయంగా వుంది తమ ఉపాధ్యాయత్వం వలన. ఏంచేస్తావో తల్లీ! అధ్యక్షా మా భయం బాపవా ? —పేరంటు.

సూళూరుపేట

18 తేదినుండి పోలేరమ్మ జాతర జరిగింది. ఇదివరకు జరిగినప్పుడు సుమారు 200 జంతువుల బలిచ్చారు. ఈసారి నెల్లూరు కురుగంటి రాఘవరెడ్డిగారి ప్రచార ప్రభావమున గ్రామపోతునుగూడ నరకలేదు. రాఘవరెడ్డి: మీ పట్టుదల ప్రశంసనీయం. పశువులన్నీ-మీ ప్రాణాలు పదిగాలాల పాటుండునట్లు దీవిస్తున్నవి.

16 తేదిన ఇంటి కృష్ణరావుగారి యాజమాన్యాన సూళూరుపేట కాంగ్రెసు సభ్యులు సమావేశమై కస్తూరిబా స్మారకనిధికి స్థానిక కమిటీని నిర్ణయించారు. అధ్యక్షులు అరవభూమి రామచంద్రారెడ్డిగారు —మా. వి.

కావలి

21 తేది రెడ్ క్రాసు దంపతులకు సుమారు రు 8500 లయినే, ఆ హోమ్మనిస్టు తవలాయిస్టుకాడికి పోయేవరకు చేతులు ముడుచుకపోయాయి. పాపం కష్టపడ్డవాళ్లు గదండీ ! —పురవాసి.

అల్లూరు

ఆర్. కె. మిడిలిస్కూలు వార్షికోత్సవం, వి. ఎస్. వెంకటనారాయణ ఎం. ఏ. బి. ఇ. డి గారధ్యక్షతన ఆహ్లాదకరంగా జరిగింది. —ఒ. వి.

ఉండాలోయ్ ఉండాలి

భారతీయుల జాతిసత్వం
ఆంధ్రమహాసభలోని స్వార్థపరులు
రాయలసీమలోని కాటకపు బాధ
ఆంధ్రదేశంలోని అరవల అలజడి
తొలగాలోయ్ తొలగాలి—
రాజాకుమంత్రి
ధామకుకర్త
కవికి కలం
హాలికునకు హలం
ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం
ఉండాలోయ్ ఉండాలి.

—వి. విశ్వేశ్వరరావు.

విరుద్ధాహారములు

—చిలకపాటి శ్రీరామాచార్యులు.

మామిడి, రేగు నేరేడు, వెలగ, చింత, పనస, దానిమ్మ, ఇవి - ఉలవలు, పరిగెలు, అనుములు, ముల్లంగి, వీనిని పాలతోచేర్చి తినరాదు,

మినపపప్పుతో ముల్లంగిని, పెరుగు, అరటిపండు ఆరటిపండు, మిరియాలు, తేనే, బెల్లము, మజ్జిగ, పిప్పళ్లు, వీనిలో దేనినిగాని కాచాకుతోచేర్చితినరాదు.

కొంచినిగాని, చేపలనుగాని, పక్వముచేసిన పాత్రలో కాచాకును వండరాదు,

ముండ్లపంది మాంసముతో పందిమాంసమును - పెరుగుతో దుప్పి, కోడి, మాంసములను చేర్చితినరాదు.

నెమలి, ఉడుము, వీని మాంసములను ఆముదముచేగాని, ఆముదపు కట్టెలచేగాని వండరాదు.

తేనె, నెయ్యి, నూనె, ఉదకము వీనిని సమాంశములుగచేర్చరాదు. నూనెతో దుంపబచ్చలిని చేర్చరాదు.

యుద్ధం: (మొదటిపేజీ కొరవ)

కాన్స్టెన్జాను ఖాళీచేయబోతున్నట్లు తెలుస్తున్నది. రష్యా ఫిన్లాండు సంధిసూచనలు భగ్నమయినవి. మార్చి 27, 28 తేదులలో ఫిన్లాండుకు రష్యావారు చేసిన సంధిషరత్తులు క్రింది విధంగా ఉంటినవి. మొట్టమొదటు జర్మనీతో ఫిన్లాండు సంబంధం తెంచుకోవలెననిన్నీ, జర్మను నావలను సైనికదళాల్నా చెక్బందీ చేయడమో ఏప్రిలు ఆఖరులోగా బయటికి పంపడమో చేయాలనిన్నీ చెప్పింది. తర్వాత 1940 లో జరిగిన సంధి ప్రకారం దేశపు హద్దు నిర్ణయం కావాలనిన్నీ వెంటనే మిత్రమండలి ఖైదీలనువారికి ఇచ్చేట్లున్నూ, ఫిన్లాండు పేసలో నగరాన్ని వెంటనే ఇవ్వడు పంపించేటట్లున్నూ, 5 సంవత్సరముల లోపుగా 60 కోట్ల డాలర్ల రష్యాకుఇవ్వవలసినట్లున్నూ పెట్సామో అనే ప్రదేశాన్ని రష్యాకు ఇచ్చివేయవలసినట్లున్నూ రష్యావారుకోరారు. ఈ అధినియమాలకు ఒప్పుకొనేపక్షంలో రష్యావారు ఫిన్లాండువారికి హాంగో అనే ప్రదేశాన్ని ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. కాని ఫిన్లాండు ఈ షరత్తులను తాము ఒప్పుకోజాలమని తెలిపారు. ఇక ఎదుపరి రష్యావైఖరి గమనించవలసే ఉంది. (26-4-44)

—మా అంతర్జాతీయ విలేఖరి.

జమీన్ రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్ధ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

నేడే చూడండి! ★ త్వరపడండి!

ప్రతిభావారి మహత్తర పౌరాణిక చిత్రం.

25-4-44 మొదలు

నెల్లూరు వినాయకలో

జయప్రదముగ ప్రదర్శింపబడుచున్నది.



గగ్గయ్య
రామకృష్ణశాస్త్రి
ముండవల్లి కాంతం
వేదాంతం రాఘవయ్య
దంతశాస్త్రి
రాళ్ళపల్లి నటేశం
ఎ. రామయ్య
భానుమతి
హేమలత

నటించిన చిత్రం.

డైరెక్టరు:
ఘంటసాల బలరామయ్య

★ స్వీయ ప్రకటన. ★

ఎఱుగుదురా ?
నేను

మిమ్ములను చికాకుపెట్టక, సులువుగ, నమ్మకముగ, నాణ్యముగ, మీవ్రాతపనుల చక్కబెట్టి మీ "పెన్సలు సమస్యను" మితి వ్యయముతో పరిష్కరించగలను, కోరినంతనే అన్నిచోట్లా వివిధరకములలో నన్ను బడయగలరు.

"కావలి బ్రదర్స్ పెన్సిల్స్"

స్థాపితము 1920
కుష్టు, సుఖి, బొల్లి, మొదలగు
దీర్ఘవ్యాధులకు ప్రధమ
చికిత్సాలయము
పిన్నాటను
రెడ్డి అండ్ కో
గోపాలపురము, తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచిలు
నెల్లూరు, యస్ బాను, గాంధీనగరము, బెజవాడ

నవ యౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రమణావిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యఫార్మసీ, ట్రంకురోడ్డు.
విజయనగరం: మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో.,

ముఖ్య గమనింపు

ఆనంద సుధ :—బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు	8 ఔ.	రు 2 8 0
సుధాకస్తూరివటి :—అజీర్ణము, జ్వరము, మొ॥వ్యాధులకు 60 మాత్రలు		రు 0 8 0
ఆరోగ్యసుధ :—సమస్త మేహ వ్యాధులకు	60 మా.	రు 4 0 0
స్త్రీసుధ :—స్త్రీల సమస్తవ్యాధులకు	60 మా.	రు 3 0 0
భృంగామలక తైలం:—సమస్త శిరోవ్యాధులకు	4 ఔ.	1 0 0
మాదీఫల రసాయనము :—సమస్త పైత్యవ్యాధులకు	4 ఔ.	1 0 0

డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, చంద్రవాతం, పచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Dandavari St., Nellore (S.I).